**పత్రికాప్రకటన** **కాకినాడ , మార్చి 27, 2020.**

కోవిడ్ -19 లో భాగంగా విదేశాల్లో ఉంటూ తమ స్వస్థలాలకు వచ్చిన వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం కలక్టర్ తన కార్యాలయపు సమావేశ మందిరం నుండి అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 3,442 మంది విదేశాల్లో ఉంటూ తమ స్వస్థలాలకు వచ్చిన వారు ఉన్నారన్నారు. జిల్లాలో 55 లక్షల మంది జనాభాను సురక్షితంగా ఉంచే బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందన్నారు. ఇందులో భాగంగా విదేశాల నుండి వచ్చిన వారిని ప్రత్యేక బృందాల ద్వారా గుర్తించి, హౌమ్ ఐసొలేషన్ తో పాటు క్వరంటైన్ కేంద్రాలకు పంపడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరిగితే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విదేశాల నుండి వచ్చిన వారి లో కాకినాడ, రాజమహేంద్రవరంలతో పాటు మామిడికుదురు, మల్కీపురం, రాజోలు ప్రాంతాల్లో ఎక్కవ మంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇతర ప్రాంతాల్లో కోవిడ్ పరీక్షలు నిర్వహించి, చేతి పై స్టాంపు ఉండి ఆరు బయట తిరిగితే , అలాంటి వారి పాస్ పోర్టు సీజ్ చేయడంతో పాటు 28 రోజుల పాటు క్వారంటైన్ సెంటర్ లో కఠినంగా ఉంచడం జరుగుతుందన్నారు. విదేశాల నుండి వచ్చిన వారు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తెలిపిన విధంగా వైద్య సేవలు పొందాలని, సొంత వైద్యం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదన్నారు.

గ్రామ, మున్సిపాలిటీల్లో పారిశుధ్యం సేకరణలో తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలన్నారు. చెత్తను సేకరించడంలో 28 రోజుల పాటు ఒకే కార్మికుని ద్వారా చేపట్టాలన్నారు. వీరికి మాస్క్, గ్లౌజులు అందించాలన్నారు. చెత్తను సేకరణ పర్యవేక్షణలో అర్బన్ ప్రాంతాల్లో ఇన్ విరాన్ మెంటల్ సెక్రటరినీ, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ సెక్రటరీలను నియమించాలన్నారు. కోవిడ్-19 కు సంబంధించి చేయవల్సిన , చేయకూడనవి తెల్పే విధంగా కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఇంటిలో బట్టలు లాండ్రీలకు వేయడం లాంటివి చేయకూడదన్నారు. ఇంటి లోనే మామూలు సబ్బుతో బట్టలు శుభ్రం చేసుకోవాలని కలక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతీ రోజు కూరగాయలకు, సరుకుల కొనుగోలుకు ఒక ఇంటి నుండి ఒక్కరిని మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. గుర్తించిన మాల్స్ నుండి తమకు కావల్సిన సరుకులను నగదు చెల్లించడం ద్వారా నేరుగా ఇంటికే సరుకులు అందించే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో బొమ్మూరు, అన్నవరం, కాకినాడ క్వారంటైన్ కేంద్రాల్లో 410 మంది ఉన్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఖమ్మం లాంటి ప్రాంతాల నుండి నడక మార్గంలో జిల్లాకు వచ్చి పనులు చేసే వారికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదన్నారు. అన్ని మార్గాలు దిగ్బంధం చేయాలని కలక్టర్ ఆదేశించారు. కల్లు గీత కార్మికులు కల్లు గీతకు అనుమతించేది లేదని కలక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జేసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, డియంహెచ్ఓ సత్యసుశీల, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )